Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 311
పేజీలు : 4
సోమవారం 15.06.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ






## రాజ్యసభలో 2/3 మెజారిటీ దిశగా ఎన్డీఏ

# లోక్‌సభలో మెజారిటీ కష్టమే

- కీలకమైన బిల్లులను తీసుకురావడానికి కసరత్తు




**టి మీడియా, జూన్ 14, ఢిల్లీ బ్యూరో :** బంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లో మొదలైన తిరుగుబాటు, కేంద్రంలోని అధికార ఎన్?డీఏ కూటమికి పార్లమెంట్‌లో కలిసిరానుంది. కీలకమైన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించుకోవడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధన దిశగా ఎన్?డీఏ అడుగులు వేస్తోంది. తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికలు, టీఎంసీ ఎంపీల రాజీనామాలతో ఎగువ సభలో ఎన్?డీఏ బలం పెరిగి మూడింట రెండొంతుల మెజార్టీకి చేరువైంది. లోక్‌సభలో మాత్రం ఆ మ్యాజిక్ ఫిగర్‌కు ఎన్?డీఏ కూటమి ఇంకా దూరంలోనే ఉంది.

### టీఎంసీలో లొల్లి బీజేపీకి కలిసొస్తుందా?

పార్లమెంటు ఉభయ సభల్లోనూ మూడింట రెండొంతుల మెజారిటీని సాధించేందుకు ప్రయత్నిస్తున్న ఎన్?డీఏకు, టీఎంసీలో తలెత్తిన అంతర్గత తిరుగుబాటు బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది. రాజ్యసభలో ప్రస్తుతం ఎన్?డీఏ బలం 148 కాగా, ఝార్ఖండ్, మిజోరాంలో స్వతంత్ర స్థానాల ఎన్నికల ద్వారా మరో మూడు సీట్లు కూటమి ఖాతాలో పడనున్నాయి. దీనికి తోడు, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు రాజీనామా చేయడంతో, బంగాల్ ఉపఎన్నికల తర్వాత ఆ మూడు స్థానాలను కూడా ఎన్?డీఏ గెలుచుకోనుంది. దీంతో ఎగువ సభలో ఎన్?డీఏ బలం 154కి చేరనుంది. రాజ్యసభలో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించాలంటే 163 స్థానాలు ఉండాలి. దీనికి ఎన్?డీఏ కూటమి కేవలం 9 స్థానాల దూరంలో ఉంటుంది. రానున్న రోజుల్లో మరికొందరు టీఎంసీ ఎంపీలు (సుమారు 20 మంది) రాజీనామా చేసే అవకాశం ఉంది. ఈ కారణంగా ఎన్?డీఏ సులభంగానే 163 మార్కును దాటి, కీలక బిల్లుల ఆమోదానికి అవసరమైన సంఖ్యాబలాన్ని సాధించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ఏడాది నవంబర్‌లో ఉత్తరప్రదేశ్ నుంచి 10 మంది రాజ్యసభ ఎంపీలు పదవీ విరమణ చేయనున్నారు. గత యూపీ అసెంబ్లీలో సమాజ్‌వాదీ పార్టీకి బలం పెరగడం వల్ల అక్కడ కొన్ని స్థానాలను ఎన్?డీఏ కోల్పోయే ప్రమాదం ఉంది. మరోవైపు ప్రతిపక్ష 'ఇండియా' కూటమి బలం క్రమంగా క్షీణిస్తోంది. డీఎంకేకు చెందిన 8 మంది, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు కూటమికి దూరం కావడంతో ప్రస్తుతం 'ఇండియా' కూటమి బలం రాజ్యసభలో 64కి పడిపోయింది. వైఎస్సార్ కాంగ్రెస్‌కు 7 సీట్లు ఉండగా, బిజూ జనతా దళ్‌కు 6 సీట్లు



ఉన్నాయి. ఎండీఎంకే వంటి స్వతంత్ర పార్టీలు బిల్లుల ఆధారంగా ఎటువైపు అయినా మొగ్గు చూపే అవకాశం ఉంది.

### లోక్‌సభలో మెజారిటీ కష్టమే!


లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించాలంటే 363 మంది ఎంపీల మద్దతు అవసరం ఉంటుంది. తృణమూల్ కాంగ్రెస్ నుంచి విడిపోయిన దాదాపు 20 మంది ఎంపీలు ప్రత్యేక వర్గంగా ఏర్పడి ఎన్?డీఏకు మద్దతు ఇవ్వడానికి సిద్ధమయ్యారు. వీరంతా సోమవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి, తాము టీఎంసీ నుంచి విడిపోతున్నట్లు అధికారిక లేఖను అందజేయనున్నారు. ఈ తిరుగుబాటు ఎంపీల మద్దతుతో లోక్‌సభలో ఎన్?డీఏ బలం 313కి చేరనుంది. అయినప్పటికీ, లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదానికి అవసరమైన 363 మార్కును చేరుకోవడానికి ఎన్?డీఏ దూరంలో ఉంటుంది.

### ఆ బిల్లులు పాసవ్వాలంటే?

వచ్చే వర్షాకాల సమావేశాల్లో అత్యంత కీలకమైన బిల్లులను తీసుకురావడానికి ఎన్?డీఏ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కానీ రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించడానికి ప్రత్యేక మెజారిటీ అవసరం. దీని ప్రకారం, సభలో మొత్తం సభ్యుల్లో కనీసం సగం మంది హాజరు కావాలి. హాజరై ఓటు వేసిన వారిలో మూడింట రెండు వంతుల మెజారిటీ లభిస్తేనే సదరు బిల్లు ఆమోదం పొందుతుంది. ఏప్రిల్?లో జరిగిన ఓటింగ్ సమయంలో 528 మంది ఎంపీలు హాజరయ్యారు. దీనివల్ల 2/3 మెజారిటీకి అవసరమైన సంఖ్య 352గా నిర్ణయించడమైంది. అయితే ఈ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు రావడంతో, 54 ఓట్ల తేడాతో బిల్లు వీగిపోయింది. ఒకవేళ బీజేపీ కనుక 2/3 మెజారిటీ సాధించగలిగితే చాలా సులువుగా తను అనుకున్న బిల్లును ఆమోదించగలుగుతుంది. మరి ఏం కానుందో చూడాలి.

# పెట్టుబడులే లక్ష్యంగా

- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన




**టి మీడియా, జూన్ 14 ,అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించనున్నారు. నేడు బెంగళూరు నుంచి సింగపూర్? పర్యటనకు సీఎం బయల్దేరారు. రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్టులు సహా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం బృందం సింగపూర్?లో పర్యటించనుంది. 16 తేదీ రాత్రి ముఖ్యమంత్రి స్వదేశానికి తిరిగి రానున్నారు.

సింగపూర్ కాలమానం ప్రకారం ఉదయం ఆ దేశంలోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో మొదటగా సీఎం చంద్రబాబు సమావేశం అవుతారు. పర్యటనలో తొలిరోజు స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో జరిగే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు హాజరవుతారు. అనంతరం హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రాస్ బాచ్ తో విందు సమావేశంలో సీఎం పాల్గొంటారు.సింగపూర్ సీనియర్ మంత్రి లో యెన్ లింగ్‌తో సమావేశమవుతారు. గూగుల్ క్లౌడ్‌అధ్యక్షుడు కరణ్ భజ్వా, జీఐసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ అడ్వైజర్ లిమ్ సియాంగ్ గౌన్‌తో చర్చిస్తారు. వైసీహెచ్ లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రాబర్ట్ యాప్‌తోనూ, నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ టాన్ యెంగ్ చెయ్‌తో భేటీ అవుతారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్‌తోనూ పలు అంశాలపై చర్చిస్తారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో, సీఐఐ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందంతోనూ సమావేశం అవుతారు. హోం మంత్రి కె షణ్ముగమ్, మానవ వనరుల శాఖ మంత్రి టాన్ సీ లెంగ్‌తో చివరిగా భేటీ అవుతారు.


### సీఐఐ నిర్వహించే రోడ్ షోకు హాజరుకానున్న సీఎం

రెండవ రోజు పర్యటనలో భాగంగా 16వ తేదీ ఉదయం కాకతీయ కల్చరల్ అసోసియేషన్ సీబీఎన్ఏ361ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. ఏపీఏసీ సెమికండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. సుర్బానా జురాంగ్-అమరావతి ప్లానింగ్ సమావేశానికి హాజరవుతారు. అనంతరం సింగపూర్ ఉప ప్రధానమంత్రి, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్ బృందంతో సమావేశం అవుతారు.వరల్డ్ సిటీస్ సమ్మిట్ లీడర్షిప్ ప్లీనరీలో పాల్గొని ప్రసంగిస్తారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్ ఎగ్జిబిషన్ సందర్శిస్తారు. సింగపూర్ పెవిలియన్, ఇన్నోవేటర్ల అలయ్, గూగుల్ టెక్నాలజీస్ స్టాల్స్ ప్రధానంగా పరిశీలిస్తారు. సీ్ట్రియమ్ సమావేశంలోనూ పాల్గొంటారు. పర్యటనలో చివరిగా సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ -2026 బిజినెస్ రోడ్ షోలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈడీబీ సీఈఓ షన్మోహన్, సీఆర్డీఏ అధికారుల బృందం కూడా వెళ్లనున్నారు.

**టి మీడియా, జూన్ 14, ఢిల్లీ బ్యూరో** తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది. ఓ వైపు ఎండలు, మరోవైపు వర్షాలు కురుస్తున్నాయి.. నైరుతి రుతుపవనాలు విస్తరిస్తుండటంతో చాలా ప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణ పరిస్థితులపై వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో శనివారం ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మన్యం, అల్లూరి సీతారామరాజు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయి. దీంతో పాటు ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ పరిధిలోని జిల్లాల్లో కూడా పిడుగులతో కూడిన వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో కూడా ఇదే పరిస్థితి ఉండొచ్చంటోందో వాతావరణ శాఖ. ఈ నేపథ్యంలో వర్షం పడే సమయంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు కాకపోయినా, ఓ మోస్తరు జల్లులతో జిల్లాలోని వాతావరణం పూర్తిగా చల్లబడింది. కర్నూలు నగరంతో పాటు దాదాపు అన్ని గ్రామీణ ప్రాంతాలలో వర్షం పడ్డాయి. ఎండ తీవ్రతకు ఎండిపోతున్న పంటలకు ఈ అకాల వర్షాలు... ఎంతో మేలు చేకూర్చాయి. దీంతో

# భయంకరమైన ఎల్‌నినో

## వేడి ఎక్కువ, వర్షం తక్కువ..



రైతన్నల్లో ఆనందం వ్యక్తమవుతోంది. చాలా రోజుల తర్వాత వాతావరణం ఇలా ప్రశాంతంగా మారడంతో జిల్లా ప్రజలు తీవ్రమైన ఉక్కపోత నుండి ఉపశమనం పొందారు. మార్కాపురం పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం నుండి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. ఉదయం నుంచే ఆకాశం పూర్తిగా మేఘావృతమై, నిరంతరాయంగా పడుతున్న వర్షంతో వాతావరణం అంతా ఒక్కసారిగా చల్లబడింది. చాలా రోజుల తర్వాత కురుస్తున్న ఈ వర్షం వల్ల స్థానిక ప్రజలకు ఎండల తీవ్రత, ఉక్కపోత నుండి పెద్ద ఉపశమనం లభించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో కురిసిన వర్షాలతో వాతావరణం పూర్తిగా చల్లబడింది. ముఖ్యంగా రాజోలు దీవిలో తెల్లవారుజాము నుంచే ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడటంతో ప్రజలకు పెద్ద ఉపశమనం లభించింది. హైదరాబాద్, మేడ్చల్, మహబూబాబాద్, నిజామాబాద్.. రంగారెడ్డి, వరంగల్, యాదాద్రికి ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది వాతావరణశాఖ. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో గత రెండు రోజుల నుండి దంచికొడుతున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా అచ్చంపేట మండలం చౌటపల్లి గ్రామ సమీపంలోని వాగుకు భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ప్రవాహం తీవ్ర రూపం దాల్చింది. ఈ ఉధృతి కారణంగా చౌటపల్లి గ్రామం నుండి చౌటపల్లి తండాకు వెళ్లే దారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దేశ వ్యవసాయ రంగాన్ని ఎల్‌నినో చుట్టుముడుతోంది. దేశానికి అత్యధిక వర్షాలు అందించే నైరుతి రుతుపవనాలు ఇప్పటికే ఆలస్యంగా దేశంలోకి ప్రవేశించాయి.

# నేటి నుంచే విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్

## సోమవారం నుంచి శనివారం వరకు ఇదే మెనూ



**టి మీడియా, జూన్ 14, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకానికి ఈ నెల 15న (రేపు) రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తొలి విడత మొత్తం 1,302 విద్యా సంస్థల్లో ప్రారంభించనున్నారు. అందులో 1,269 స్కూల్స్, 33 కాలేజీలు ఉన్నాయి. వాటిల్లోని మొత్తం 1,44,610 మంది స్టూడెంట్స్?కు వారంలో ఆదివారం మినహా మిగిలిన 6 రోజులు ఉదయం పూట అల్పాహారం అందిస్తారు.

మిగతా 4లో..

# తెలంగాణ కొత్త సీఎస్ ఎవరు?

- కొత్త ప్రధాన కార్యదర్శిపై చర్చలు




**టి మీడియా, జూన్ 14, హైదరాబాద్ బ్యూరో:** వచ్చే నెల నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎవరు? రామకృష్ణారావును మరోసారి పొడిగిస్తారా? లేక కొత్తవారిని నియమిస్తారా? అనే అశం ఇప్పుడు సచివాలయ వర్గాల్లో హాట్ టాపిక్. ప్రస్తుత సీఎస్ పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనున్నందున ఈ అంశం మరోసారి చర్చనీయాంశమైంది. సీనియర్ ఐఏఎస్ అధికారులు సంజయ్ జాజు, జయేశ్? రంజన్, వికాస్‌రాజ్, సవ్యసాచి ఘోష్ పేర్లు కూడా రేసులో వినిపిస్తున్నాయి. అయితే కీలకమైన కుర్చీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మనసులో ఏముందో త్వరలోనే తేలనుంది.

మిగతా 4లో..

## ఏడు రోజులు

# తెలంగాణలో వర్షాలు..

- హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరిక



**టి మీడియా, జూన్ 14, హైదరాబాద్ బ్యూరో:** రాగల ఏడు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయిన హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు, మధ్య తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే రాబోయే రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని తెలిపింది. ఆ తర్వాత మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు నుంచి మూడు డిగ్రీల వరకు తగ్గుతాయని పేర్కొంది.. గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఎల్లుండి ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.బుధవారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.గురువారం నాడు రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శుక్ర, శని వారాల్లో రాష్ట్రంలోని పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గంటలకు 40-50కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది.

## తెలంగాణలో ఓటర్ల

# మ్యాపింగ్ కంప్లీట్?!

- తమ ఇళ్లకు ఎవరూ రాలేదంటూ అర్హుల ఆందోళన



**టి మీడియా, జూన్ 14, హైదరాబాద్ బ్యూరో:** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-సర్) ముందస్తు సన్నాహాల్లో భాగంగా తెలంగాణలో చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం నిలిపివేసింది. గత ఆరు నెలల నుంచి జరుగుతున్న ఈ ప్రక్రియ శనివారం నుంచి నిలిచిపోయింది. ఇప్పటివరకు మొత్తం 3,38,29,018 మంది ఓటర్లకు గానూ 2,36,54,232 (69.92%) మంది మ్యాపింగ్‌ను ఎన్నికల సంఘం సిబ్బంది పూర్తి చేశారు. మరో 1,01,74,786 మంది ఓటర్లను మ్యాపింగ్‌లో అధికారులు గుర్తించలేదు.తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లోని 35,985 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టారు. 2002, 2025 ఓటర్ల జాబితాల్లో పేర్లు ఉన్న వారి ఇంటింటికీ బీఎల్‌వో (బూత్? లెవల్ ఆఫీసర్?)లు వెళ్లారు. ఇందుకోసం 33 మంది డీఈవోలు, 119 మంది ఈఆర్వోలు, 867 మంది ఏఈఆర్వోలు, 3,596 మంది పర్యవేక్షకులు, 35,985 మంది బీఎల్‌వోలు విధుల్లో పాల్గొన్నారు. ఈ నెల 25 నుంచి రాష్ట్రంలో సర్? (ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో 2002, 2025 జాబితాల్లో పేర్లు ఉండి, మ్యాపింగ్ జరిగిన ఓటర్లు ఎలాంటి గుర్తింపు కార్డులు సమర్పించకున్నా వారి పేర్లను తుది ఓటర్ల జాబితాలో

మిగతా 4లో..

# 'సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే లైన్‌ను చేపట్టండి'

- రైల్వే బోర్డుకు ఏపీ సర్కార్ విజ్ఞప్తి

**టి మీడియా, జూన్ 14 , సత్తుపల్లి :**

సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైల్వే బోర్డును కోరింది. ఈ ప్రాజెక్టు అమలైతే రైల్వే శాఖకు గణనీయమైన ఆదాయం లభిస్తుందని, ఫైనాన్షియల్ ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్ (ఎఫ్ఐఆర్ఆర్) 14 శాతానికి పైగా ఉంటుందని ప్రభుత్వం వివరించింది. సాధారణంగా 10 శాతానికి మించిన ఎఫ్ఐఆర్ఆర్ ఉన్న ప్రాజెక్టులను రైల్వే శాఖ సొంత నిధులతో చేపట్టే అవకాశం ఉండటంతో, ఈ లైన్‌ను కూడా పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మించాలని కోరింది.



**ఉమ్మడి రాష్ట్రంలోనే ఆమోదం**

భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) నుంచి కొవ్వూరు వరకు రైల్వే లైన్ నిర్మాణానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే ఆమోదం లభించింది. అయితే నిర్మాణ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం సగం వాటా భరించాలని అప్పట్లో రైల్వే శాఖ షరతు విధించింది. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించేందుకు ముందుకు రాకపోవడంతో ప్రాజెక్టు ముందుకు సాగలేదు.

**కొత్త ప్రతిపాదన ఇదే**

ప్రస్తుతం సింగరేణి బొగ్గు రవాణా అవసరాల కోసం భద్రాచలం రోడ్ నుంచి సత్తుపల్లి వరకు రైల్వే లైన్ ఇప్పటికే నిర్మించారు. దీంతో సత్తుపల్లి నుంచి కొవ్వూరు వరకు మాత్రమే కొత్త లైన్ వేస్తే సరిపోతుందని ఏపీ ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ఈ కొత్త మార్గం రుద్రాక్షపల్లి, నాయుడుపేట, దమ్మపేట, అశ్వారావుపేట, జీలుగుమిల్లి, తాడువాయి, జంగారెడ్డిగూడెం, రాజవరం, పొంగుటూరు, చిన్నాయగూడెం, దేవరపల్లి, పంగిడి మీదుగా వెళ్లనుంది. మొత్తం 118.9 కిలోమీటర్ల పొడవున్న ఈ లైన్‌లో 70.31 కిలోమీటర్లు ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉంటాయి.

**నిధులపై భిన్నాభిప్రాయాలు**

ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం సగం నిధులైనా లేదా భూసేకరణ వ్యయాన్నైనా భరించాలని రైల్వే శాఖ గతం నుంచి సూచిస్తోంది. అయితే రాష్ట్ర విభజన చట్టంలో ఈ ప్రాజెక్టును కేంద్రం చేపడతామని పేర్కొన్నందున, పూర్తి వ్యయాన్ని రైల్వే శాఖే భరించాలని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది.

**బొగ్గు రవాణాకు భారీ ప్రయోజనం**

సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే లైన్ పూర్తయితే కొత్తగూడెం, మణుగూరు ప్రాంతాల్లోని సింగరేణి గనుల నుంచి బొగ్గును కాకినాడ పోర్టుకు తరలించే దూరం 140 కిలోమీటర్లకు పైగా తగ్గనుంది. దీంతో రవాణా వ్యయాలు తగ్గడంతో పాటు రైల్వే శాఖకు అధిక ఆదాయం లభించే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టును పూర్తిగా రైల్వే శాఖ నిధులతోనే చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తామని రైల్వే బోర్డుకు స్పష్టం చేసింది.

# కామారెడ్డిలో 'ఆడియో లీక్' కలకలం

- పీసీసీ చీఫ్ గుస్సా

**టి మీడియా, జూన్ 14, కామారెడ్డి :**

కామారెడ్డి కాంగ్రెస్ పంచాయితీ మరింత ముదిరింది. మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, స్థానిక నేత గడ్డం చంద్రశేఖర్ రెడ్డిల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరింది. ఈ ఇద్దరు నేతల గ్రూప్‌లు విమర్శలు, ప్రతి విమర్శలతో పీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశాయి. ఇదే సమయంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను ఉద్దేశించి షబ్బీర్ అలీ మాట్లాడినట్లు బయటకొచ్చిన ఆడియో ఒకటి కలకలం రేపుతోంది.

**తారాస్థాయికి చేరుకున్న వర్గపోరు**

కామారెడ్డి కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు గాంధీభవన్‌కు చేరుకుంది. సీనియర్ నేత షబ్బీర్ అలీ, స్థానిక నేత గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మధ్య పంచాయితీ పార్టీ క్రమశిక్షణ సంఘం కోర్టుకు చేరింది. మొన్నటి వరకు కామారెడ్డి కాంగ్రెస్‌లో సీనియర్ నేత షబ్బీర్ అలీ చెప్పిందే చెల్లుబాటు అయ్యేది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి రాజకీయంతో పరిస్థితిలో మార్పు వచ్చింది. ఆయన నియోజకవర్గంలో చురుగ్గా ఉంటూ, పార్టీ క్యాడర్‌ను తనవైపు తిప్పుకున్నారు. దీంతో పార్టీ రెండు గ్రూపులుగా చీలిపోయింది. షబ్బీర్ అలీ ఇంట్లోనే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఉండేది. కొత్త డీసీసీ అధ్యక్షుడిగా ఆలె మల్లికార్జున్ నియమితులైన తర్వాత పార్టీ ఆఫీస్‌ను వేరే చోటకు మార్చారు. దీనికి చంద్రశేఖర్ రెడ్డే కారణమని షబ్బీర్ అలీ వర్గం ఆరోపిస్తోంది. ఇలా ముదిరిన వర్గపోరు ఒకరినొకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకునే స్థాయికి చేరుకుంది.

**పార్టీ క్రమశిక్షణ కమిటీ రంగంలోకి**



ఇదే సమయంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను, మహిళలను కించపరిచేలా షబ్బీర్ అలీ వ్యాఖ్యలు చేసినట్లుగా బయటపడిన ఓ వీడియో రాజకీయాన్ని మరింత వేడెక్కించింది. ఈ అంశం ఏఐసీసీ దృష్టికి కూడా వెళ్లడంతో పార్టీ తీవ్రంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఇరువురు నేతలు రెండు గ్రూపులుగా మారి, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు పార్టీ క్రమశిక్షణ కమిటీ రంగంలోకి దిగింది.

**షబ్బీర్ అలీ వ్యాఖ్యలపై చర్యలు**

షబ్బీర్ అలీ చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేశ్? కుమార్? గౌడ్ స్పందించారు. తాను షబ్బీర్ అలీ మాదిరిగా దిగజారి మాట్లాడలేనని, 40 ఏళ్లుగా తనపై లేని ఆరోపణలు ఇప్పుడు రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ రెడ్డిని పార్టీలోకి తీసుకొచ్చింది షబ్బీర్ అలీయేనని, ఆయన వ్యాఖ్యలపై పార్టీ క్రమశిక్షణ కమిటీ చర్యలు తీసుకుంటుందని మహేశ్? కుమార్? వెల్లడించారు. ప్రత్యేకంగా సమావేశమైన పీసీసీ క్రమశిక్షణ కమిటీ, షబ్బీర్ అలీ చేసిన వ్యాఖ్యలను నిశితంగా పరిశీలించింది. షబ్బీర్ అలీకి షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆ అంశంపై తక్షణమే సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. షబ్బీర్? అలీ ఇచ్చే సమాధానంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.




## ఏఈఓ సన్మానం

**టీ మీడియా ,జూన్, 14 ,,టేక్మాల్:**

టేక్మాల్ మండలంలోగ్రామ బొడ్మట్ పల్లిలోవ్యవసాయ శాఖలో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఏఈఓగా సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు విశేష సేవలందించిన లక్ష్మి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆమెకు గ్రామస్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. సేవలను కొనియాడిన గ్రామస్థులు ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామ పెద్దలు లక్ష్మి సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. ఆమెకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు.రైతులకు అండగా విధి నిర్వహణలో బదిలీపై వెళ్తున్న లక్ష్మి తన భవిష్యత్ కార్యజీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతులు గ్రామస్థులు ఆకాంక్షిస్తూ ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవం..తల్లి,బిడ్డ క్షేమం

**టీ మీడియా, జూన్ 14, రాయపోల్ :**



సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామానికి చెందిన సౌందర్య అనే గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తుండగా అంబులెన్స్ లోనే ప్రసవించింది. ఆమెకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కి సమాచారం ఇచ్చారు.దౌల్తాబాద్ నుంచి వచ్చిన 108 అంబులెన్స్ సిబ్బంది ఆమెను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు అధికమయ్యాయి. దీంతో అంబులెన్స్ సిబ్బంది ఆమెకు ప్రసవం చేశారు. ఆమె ఆడ బిడ్డకి జన్మనిచ్చింది. తల్లి,బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండడంతో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా గర్భిణికి సహాయమందించిన 108 సిబ్బంది దేవేందర్, నర్సింలుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి యూరియా యాప్ ద్వారా విక్రయాలు

- రైతులు ఆందోళన చెందవద్దు.. • యూరియాకు కొరత లేదు
- ఏవో అశోక్ కుమార్

**టీ మీడియా,జూన్14,సింగరేణి(కారేపల్లి):**



రైతులకు యూరియా కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం యూరియా యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ తెలిపారు.ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సోమవారం నుంచి యూరియా విక్రయాలు యాప్ ద్వారానే నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కారేపల్లి మండలంలోని సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కారేపల్లి,గాంధీనగర్,ఎర్రబోడు,సీతారాంపురం,మాదారం స్టాక్ పాయింట్లలో ప్రస్తుతం 55 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.రైతులు యూరియా కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ముందస్తుగా అధిక మొత్తంలో యూరియాను నిల్వ ఉంచడం వల్ల నత్రజని గాలిలో కలిసిపోయి ఆశించిన ఫలితాలు లభించవని సూచించారు.అధిక యూరియా వినియోగం వల్ల చీడపీడల సమస్యలు పెరిగి దిగుబడులు తగ్గే అవకాశం ఉందన్నారు.అలాగే పంట నాణ్యత కూడా దెబ్బతింటుందని పేర్కొన్నారు.రైతులు సిఫారసు చేసిన మోతాదులోనే యూరియాను వినియోగించాలని,ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడితే తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం పొందవచ్చని అశోక్ కుమార్ సూచించారు.




## ప్రతిభకు పేదరికం అడ్డుకాదు

- పదిలో మెరిసిన విద్యార్థినికి సర్పంచ్ టోనీ రూ.10 వేల ఆర్థిక సాయం

**టీ మీడియా,జూన్14,సింగరేణి(కారేపల్లి):**

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఓ విద్యార్థిని కుటుంబ ఆర్థిక పరిస్థితికి చలించిన సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.ఆదివారం కారేపల్లిలోని మోడల్ స్కూల్‌లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రతిభకు పురస్కారం"కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది.కారేపల్లి మండలం గాదెపాడుకు చెందిన మమత కోమట్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి 548 మార్కులు సాధించింది.కార్యక్రమంలో మమతను సన్మానిస్తున్న సందర్భంగా ఆమె కుటుంబ పరిస్థితులను వివరిస్తూ భావోద్వేగానికి గురైంది.ఈ సందర్భంగా ఆమె తండ్రి యనమగండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, గాదెపాడు గ్రామంలో తట్టలు,బుట్టలు అల్లుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు.ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పెరగడంతో తమ వృత్తికి గిరాకీ తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇద్దరు కుమార్తెల చదువుల కోసం కష్టపడుతున్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కన్నీటి పర్యంతమయ్యారు.కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న సర్పంచ్ టోనీ వెంటనే స్పందించి మమత చదువుల కోసం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం ప్రతిభకు అడ్డుకాదని,లక్ష్య సాధన కోసం విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు.అనంతరం ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి,ఫౌండేషన్ ప్రతినిధులు భూక్య కర్ణ, ముత్తబోయిన శ్రీనివాస్,దస్తగిరి,వీరస్వామి భాస్కర్

# ఒమన్ తీరంలో మరో నౌకకు ప్రమాదం

- షిప్‌లో 14 మంది భారతీయ సిబ్బంది

**టి మీడియా, జూన్ 14, ఢిల్లీ బ్యూరో:**

గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న మరో నౌక ప్రమాదానికి గురైంది. భారత్ జెండాతో ప్రయాణిస్తున్న విరాట్ వన్ అనే నౌక ఒమన్ తీరానికి సమీపంలో ప్రమాదానికి గురైందని ఒమన్‌లోని భారత ఎంబసీ ఎక్స్‌లో పోస్టు చేసింది. నౌకలో 14 మంది భారతీయ సిబ్బంది ఉన్నట్లు తెలిపింది. ఒమన్ సాయంతో నౌకలోని సిబ్బందిని రక్షించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించింది.

ఒమన్ తీరానికి దాదాపు 80 నాటికల్ మైళ్ల దూరంలో నౌక ప్రమాదానికి గురైనట్లు అమెరికా నౌకాదళానికి తొలుత సమాచారం అందినట్లు తెలిసింది. వెంటనే అమెరికా నేవీకి చెందిన పీ-8 సముద్ర గస్తీ విమానం ఘటనా స్థలానికి చేరుకుని, మునిగిపోతున్న నౌక సమీపంలో ఒక లైఫ్ రాఫ్ట్‌ను జారవిడిచింది. నౌకలోని సిబ్బంది లైఫ్ రాఫ్ట్‌లోకి సురక్షితంగా చేరుకున్నట్లు సమాచారం. గత వారం ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న నౌకలపై అమెరికా దాడులు చేసింది. ఈ దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతిచెందారు. ఈ క్రమంలోనే మరో ప్రమాదం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఇంజిన్? వైఫల్యం కారణంగానే!**



మరోవైపు, ఈ ఘటనపై మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం ఎక్స్? వేదికగా స్పందించింది. విరాట్ 1 అనే వాణిజ్య నౌకలో ఇంజిన్ వైఫల్యం కారణంగా సమస్య తలెత్తినట్లు పేర్కొంది. అందులోని భారతీయ సిబ్బందిని సురక్షితంగా లైఫ్? రాఫ్ట్?లోకి మారినట్లు తెలిపింది. అందులో భారత్?కు చెందిన 14 మంది సిబ్బంది ఉన్నారని వెల్లడించింది. ఒమన్ అధికారుల సమన్వయంతో, సమీపంలోని నౌకల ద్వారా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొంది.ఇదిలా ఉండగా, ఒమన్ తీర ప్రాంతానికి సమీపంలో ఉన్న ఓ చమురు ట్యాంకర్‌లో విధులు నిర్వహిస్తున్న భారతీయ నావికుడు అనారోగ్యంతో మృతి చెందాడు. అయితే, సకాలంలో వైద్య సాయం అందకపోవడమే వల్లే ఆయన మృతిచెందినట్లు ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్‌యూఐ) ఆరోపించింది. మరోవైపు, ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న ప్రాంతీయ ఉద్రిక్తతలు, క్షిపణి దాడుల భయంతో సహాయక చర్యల్లో జాప్యం జరుగుతున్నట్లు సమాచారం. మృతుడు తమిళనాడుకు చెందిన 35 ఏళ్ల నిశాంత్ ఉర్తనాథన్‌గా వర్గాలు పేర్కొన్నాయి. ఆయన ఎంటీ సెలెస్టియల్ అనే నౌకలో సెకండ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నట్లు తెలిపాయి. జూన్ 8 నుంచి ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యాడని, అప్పటినుంచి వాంతులు చేసుకుంటూ ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించిందని సహచర సిబ్బంది తెలిపారు. ఈ విషయాన్ని వెంటనే నౌక యాజమాన్యానికి తెలియజేసినట్లు వాళ్లు పేర్కొన్నారు.

**ఉర్తనాథన్? మృతిపై స్పందించిన ఎంబసీ**

అయితే, ఈ విషయంపై మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ఒమన్‌లోని దుక్మ్ పోర్టులో ఉన్న నౌకలో వైద్యపరమైన సమస్యల కారణంగా భారత జాతీయుడు ఉర్తనాథన్ మరణించాడని వెల్లడించింది. అతని మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి ప్రయత్నాలు ప్రారంభించినట్లు కూడా పేర్కొంది. అలాగే, మృతుడి కుటుంబ సభ్యులు, నౌక సిబ్బంది, సంబంధిత అధికారులతో రాయబార కార్యాలయం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని తెలిపింది. అయితే, అతడి మరణానికి దారితీసిన వైద్యపరమైన పరిస్థితుల వివరాలను రాయబార కార్యాలయం వెల్లడించలేదు.ఇక, మే 20న, హార్మూజ్ జలసంధిపై అమెరికా దిగ్బంధనాన్ని ఉల్లంఘించేందుకు ప్రయత్నించిందనే అనుమానంతో మెరైన్స్ దళాలు మీ సెలెస్టియల్‌ను అడ్డగించాయని, అయితే గాలింపు చర్యల అనంతరం దానిని విడుదల చేశారని యూఎస్ సెంట్రల్ కమాండ్ ఒక ప్రకటనలో తెలిపింది. నౌక సిబ్బందిని తమ మార్గాన్ని మార్చుకోవాలని సూచించింది.

# లండన్‌లో భారత సంతతి యువకుడి దారుణ హత్య..

**టి మీడియా, జూన్ 14, ఢిల్లీ బ్యూరో:**

లండన్‌లో భారత సంతతి యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. పశ్చిమ లండన్ లోని సౌత్‌హాల్ ప్రాంతంలో పంజాబ్ కు చెందిన 26 ఏళ్ల గుర్భేజ్ సింగ్ ను దుండగులు కత్తితో పొడిచి చంపారు. ఈ విషయాన్ని మెట్రోపాలిటన్ పోలీసులు శ అధికారికంగా వెల్లడించారు. ఈ ఘటనతో లండన్‌లోని భారత సమాజంలో ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం అర్ధరాత్రి దాదాపు 12:30 గంటలకు నార్త్ రోడ్‌లోని డోర్మర్స్ వెల్స్ లేన్ జంక్షన్ వద్ద ఈ దాడి జరిగింది. కత్తిపోట్లపై సమాచారం అందుకున్న లండన్ అంబులెన్స్ సర్వీస్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు, పారామెడికల్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకునేసరికి ఇద్దరు వ్యక్తులు గాయాలతో పడి ఉన్నారు. తీవ్ర గాయాలపాలైన గుర్భేజ్ సింగ్‌ను రక్షించేందుకు వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. దాంతో అతడు మరణించినట్లు ప్రకటించారు. ఈ ఘటనలో గాయపడిన 30 ఏళ్ల మరో వ్యక్తిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స అనంతరం అతడు డిశ్చార్జ్ అయ్యాడు. ఈ హత్యకు సంబంధించి పోలీసులు ఘటనా స్థలంలోనే 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న ఏడుగురు వ్యక్తులను అనుమానంపై అరెస్ట్ చేశారు.లోతైన విచారణ అనంతరం ఆరుగురిని ఎలాంటి తదుపరి చర్యలు లేకుండా విడుదల చేయగా.. ఒక వ్యక్తికి బెయిల్ మంజూరు చేశారు. మెట్ స్పెషలిస్ట్ క్రైమ్ కమాండ్ డిటెక్టివ్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ అలిసన్ ఫాక్స్‌వెల్ మాట్లాడుతూ.. 'గుర్భేజ్ సింగ్ హత్యపై దర్యాప్తు కొనసాగుతోంది. ఆయన కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి. దాడి జరిగిన ప్రాంతంలో సీసీటీవీ ఫుటేజ్ ఉన్నవారు లేదా ఘటనను చూసినవారు ఎవరైనా ఉంటే దయచేసి మమ్మల్ని సంప్రదించాలి' అని విజ్ఞప్తి చేశారు.ఈ విషాద ఘటన నేపథ్యంలో గుర్భేజ్ సింగ్ మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంత్యక్రియల ఖర్చుల కోసం అతడి స్నేహితులు, కుటుంబ సభ్యులు 'గోఫండ్‌మీ' ద్వారా నిధుల సేకరణ ప్రారంభించారు. 16,000 యూరోల లక్ష్యంతో ప్రారంభించిన ఈ క్యాంపెయిన్‌లో ఇప్పటివరకు 737 మంది దాతల నుంచి 11,114 యూరోలు సమకూరాయి.



## స్కూల్ టైమింగ్స్‌కు అనుగుణంగా బస్సులు

- ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి

**టి మీడియా, జూన్ 14,హైదరాబాద్ :**



వేసవి సెలవుల అనంతరం రేపటి (జూన్ 15 సోమవారం) నుండి రాష్ట్రవ్యాప్తంగా 2026-27 విద్యాసంవత్సరానికి గాను పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు కలగకుండా అన్ని రూట్లలో తగినన్ని స్కూల్ బస్సులను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి అన్ని రీజియన్‌ల అధికారులను ఆదేశించారు. నూతన విద్యాసంవత్సరంలో మొత్తం 227 పనిదినాలు ఉన్నందున, విద్యార్థులు సకాలంలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాలను సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని రీజియన్ల అధికారులు, డిపో మేనేజర్లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి రవాణా ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఎండీ సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల స్కూల్ టైమింగ్స్‌కు అనుగుణంగా బస్సు సర్వీసులను క్రమబద్ధీకరించాలని, గతంలో నడిపిన అన్ని స్కూల్ రూట్లను విధిగా పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు బస్సుల కోసం ఎక్కువ సమయం వేచి ఉండకుండా, ఉదయం, సాయంత్రం వేళల్లో ఖచ్చితమైన సమయ పాలన పాటించాలని, అవసరమైన చోట అదనపు ట్రిప్పులు నడపాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఎండీ నాగిరెడ్డి ఆదేశించారు.

## 12 ఏళ్ల మోడీ పాలన ప్రజా రంజకపాలన

- పాయం వెంకయ్య

**టీ.మీడియా,జూన్14,చింతూరు:**




12 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన ప్రజా రంజక పాలన అయ్యిందని పోలవరం జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య అన్నారు. ఈ 12 ఏళ్లలో అవినీతి రహిత, ఆదర్శ పాలన, అభివృద్ధి దిశలో ప్రపంచంలో ఐదవ స్థానాన్ని భారతదేశం చేరుకొందని పేర్కొన్నారు. దేశ ప్రజల మన్ననలు పొందడం వల్లే ఐదో స్థానానికి చేరుకుందని పేర్కొన్నారు. గత ప్రధానులు నెహ్రూ, ఇందిరాగాంధీ తదితర ప్రధానుల రికార్డులు అధిగమించారని పేర్కొన్నారు. తొలుత కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రహదారి 30 సందర్శించారు.340 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులు నాసిరకంగా ఉన్నాయని, నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, నాణ్యత ప్రమాణాలపై జరుగుతున్న నిర్మాణాల పట్ల కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ అధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు తెలిపారు. అనంతరం బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి బి కామేశ్వరి, చింతూరు మాజీ మండల అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి ( చిట్టిబాబు ) విఆర్ పురం మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు ఆదివారం చింతూరులోని లారీ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆదివాసి మహిళ ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతిగా నియమించిన ఘనత బిజెపి దే నన్నారు. బిజెపి పార్టీ పోలవరం నిర్వాసితుల కోసం, ఏజెన్సీ అభివృద్ధికి,రోడ్ల,రహదారుల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి పాఠశాలల అభివృద్ధి, ప్రజల ఆరోగ్యాభివృద్ధికి ప్రస్తుతం ఉన్న ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేస్తుందని, జి రాంజీ పథకంతో మారుమూల గ్రామాల ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో ప్రజలకు చేరువ అవ్వడానికి, ఆదరించడానికి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రతి మారుమూల గ్రామాలకు చేరవేసి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వివరిస్తామని తద్వారా మరింతగా ప్రజలు బిజెపిని ఆదరించడానికి సుగమం అవుతుందని నాయకులు పేర్కొన్నారు.

## కారేపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తోటకూరి రాంబాబు

- టీపీసీసీ ఉత్తర్వులు జారీ

**టీ మీడియా,జూన్14,సింగరేణి(కారేపల్లి):**



ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని కారేపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తోటకూరి రాంబాబును నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ సిఫారసు మేరకు వైరా నియోజకవర్గంలోని మండల, టౌన్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల నియామకాలను టీపీసీసీ ఖరారు చేసింది.ఇందులో భాగంగా కారేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష బాధ్యతలను తోటకూరి రాంబాబుకు అప్పగించింది.ఈ సందర్భంగా తోటకూరి రాంబాబు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ,వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకొని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు.రాంబాబు నియామకంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్న పాలకులు

- కారేపల్లిలో ఘనంగా చేగువేరా జయంతి

**టీ మీడియా,జూన్14,సింగరేణి(కారేపల్లి):**




విద్య,ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలమవడంతో యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆదెర్ల వినయ్‌కుమార్ విమర్శించారు.ప్రపంచ యువజన చిహ్నం,విప్లవకారుడు చేగువేరా 98వ జయంతి సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ)సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లిలోని భాగం రామనరసయ్య భవనంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆదెర్ల వినయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేపర్ లీకేజీలు,ఉద్యోగాల భర్తీలో జాప్యాలతో నిరుద్యోగ సమస్యను మరింత పెంచుతోందన్నారు.ఉద్యోగాల కల్పనను నిరంతరం వాయిదా వేస్తూ దేశ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోందని ఆరోపించారు.

యువత చేగువేరా స్ఫూర్తితో కుల,మత,ప్రాంతీయ విభేదాలకు అతీతంగా ఐక్యంగా పోరాడి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో పెరగని ఇంధన ధరలు ఎన్నికల అనంతరం ఎందుకు పెరుగుతున్నాయో పాలకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజలను మభ్యపెట్టే విధంగా పాలకులు సాకులు చెబుతున్నారని విమర్శించారు.ప్రధాని నరేంద్ర మోదీ బాటలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా నడుస్తున్నారని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.ఆరు గ్యారంటీలు,రెండు లక్షల ఉద్యోగాల హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటమే చేగువేరాకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు గాదె నరేష్,తాళ్లూరి రాజా,కాకాటి పృథ్వీ,తులసిమొగ్గ జీవన్,యర్నాగి సంపత్,ఉపెల్లి అఖిల్,మూడు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెంలో భూకంపం.

- **ఇళ్ల నుంచి బయటకు పరుగులు**

**టి మీడియా, జూన్ 14,భద్రాద్రి కొత్తగూడెం:** తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్వల్ప భూకంపం సంభవించింది. భద్రాద్రి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు వచ్చాయి. కొత్తగూడెం, భద్రాచలం, బూర్గంపాడు, పాల్వంచలో భూప్రకంపనలు వచ్చాయి. భూప్రకంపనలతో ప్రజలు భయాందోళనకు గురైనారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత తెల్లవారుజామున 2.26 గంటల సమయంలో భూప్రకంపనలు నమోదయ్యాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 3.8గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఆకస్మికంగా భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కొంతమంది నిద్రలో ఉండగానే ప్రకంపనలు గమనించి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.




అయితే ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు. భూకంప తీవ్రత తక్కువగానే ఉన్నప్పటికీ ప్రకంపనలు స్పష్టంగా అనిపించడంతో స్థానికుల్లో కొంతసేపు ఆందోళన నెలకొంది. అధికారులు పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది

# నేటి నుంచే విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్

**రాష్ట్ర ప్రభుత్వం వాటా 70 శాతం**

బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా విడతల వారీగా నూతన విద్యా సంవత్సరంలోనే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అమలు చేస్తారు. మొత్తం 33 జిల్లాల్లో 39 చోట్ల కేంద్రీకృత కిచెన్ల నిర్మాణానికి రూ. 299.90 కోట్లు ఖర్చు అవుతుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది. అందులో ఇప్పటికే ఉన్న ఏడు కిచెన్లను ఉన్నతీకరిస్తారు. మిగిలినవి నూతనంగా నిర్మాణం చేపట్టనున్నారు. ఒక్కో కిచెన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 70 శాతం భరిస్తుంది. మిగిలిన 30 శాతం మొత్తాన్ని ఆయా స్వచ్ఛంద సంస్థలు ఖర్చు భరించనున్నాయి. కిచెన్ల నిర్మాణ బాధ్యతలను తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ, మౌలిక అభివృద్ధి సంస్థ పర్యవేక్షిస్తుంది. ఇప్పటికే టెండర్లు కూడా ఖరారయ్యాయి.

ప్రధానోపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన మెనూ ఇదే

సోమవారం : దోసె (2) - సాంబారు/ చట్నీ,మంగళవారం : మిల్లెట్ ఇడ్లీ (2) ం సాంబారు,బుధవారం : పూరీ (2) - మిక్స్‌డ్ వెజిటబుల్ కుర్మా,గురువారం : బోండా (2) ం సాంబారు/చట్నీ,శుక్రవారం : ఇడ్లీ (2 )ం సాంబారు/చట్నీ,శనివారం : ఉప్మా ం సాంబారు/చట్నీ ,(ప్రీ ప్రైమరీ నుంచి 5వ తరగతి విద్యార్థులకు 150 గ్రాముల చొప్పున, 6 నుంచి 12 తరగతుల వారికి రెండు వందల గ్రాముల చొప్పున ఉప్మా అందిస్తారు.)

22 లక్షలు : బ్రేక్‌ఫాస్ట్ పథకంతో తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం ప్రీ ప్రైమరీ (పూర్వ పాథమిక) నుంచి ఇంటర్మీడియట్? వరకు చదువుతున్న 22 లక్షల విద్యార్థులు లబ్ధి పొందనున్నారు.

రూ. 720 కోట్లు : పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ కోసం రూ. 720 కోట్లు ఖర్చు చేయనున్నారు. వీటిలో పాలకు రూ. 180 కోట్లు, అల్పాహారానికి రూ. 540 కోట్లు.

రూ. 56 కోట్లు : ఇంటర్మీడియట్? విద్యార్థులకు ప్రత్యేకంగా రూ. 56 కోట్లు కేటాయించారు.

రాగి/పాలు జావ : 3 రోజులు పాలు, మరో 3 రోజులు రాగి జావ ఇస్తారు. ప్రీ ప్రైమరీ నుంచి 5వ తరగతి వరకు 75 మి.లీ., మిగిలిన తరగతుల వారికి 100 మి.లీ. చొప్పున పాలు అందజేయనున్నారు.

8 జిల్లాల్లో ప్రారంభం

బ్రే క్‌ఫాస్ట్ పథకాన్ని హరే కృష్ణ మూమెంట్ ఛారిటబుల్ ట్రస్ట్, మన్నా ట్రస్ట్‌లు మొత్తం 8 జిల్లాల్లో అమలు చేయనున్నాయి.

మన్నా ట్రస్ట్ : మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాల్లోని 107 స్కూల్స్?లో చదివే 26,294 మంది స్టూడెంట్స్?కు ఈ పథకం అందుతుంది. ఈ 2 జిల్లాల్లో 12 కాలేజీల్లో 4,132 మందికి కూడా లభిస్తుంది.

హరే కృష్ణ మూమెంట్

నారాయణపేట, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని 1,162 స్కూల్స్?లో 1,03,891 మంది స్టూడెంట్స్? ప్రయోజనం పొందుతారు. నారాయణపేట, వికారాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని 10,293 మందికి కూడా బ్రేక్‌ఫాస్ట్ అందుతుంది.

జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం

ప్రస్తుతం తెలంగాణలో పాఠశాలలకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ఇక నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీలకూ విస్తరించనున్నారు. ఇంటర్? విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది. దీన్ని కూడా సోమవారం నుంచే 33 కాలేజీల్లో మొదలుపెడతారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 430 ప్రభుత్వ కాలేజీలు ఉన్నాయి. వాటిల్లో సుమారు 1.70 లక్షల మంది విద్యను అభ్యసిస్తున్నారు.

# హెల్మెట్ వాడకం తప్పనిసరి. ఏ ఎస్ పి ..

**టీ.మీడియా జూన్14 చింతూరు:**ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాడడం వల్ల 90 శాతం ప్రమాద మరణాలు నివారించవచ్చని చింతూరు ఎ ఎస్పీ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామాన అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం ఎర్రం పేట గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ప్రయాణం చేయరాదని, అదే వాహనదారులు లైసెన్సు కలిగి, వాహనానికి సంబంధించి అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని పేర్కొన్నారు. అధిక స్పీడు తో వాహనాన్ని కేసులు పెడతామన్నారు. మైనర్లకు వాహనాలు తల్లిదండ్రులు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని హెచ్చరించారు ఈ సందర్భంగా సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతా శ్రీ ని పాల్గొని ప్రసంగించారు. సీఐ గోపాలకృష్ణ మాట్లాడుతూ యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి సేవించడం, అమ్మటం, వ్యాపారం చేసే వారికి సహకరించటం చట్టరీత్యా నేరమని, వ్యాపారం చేసేవారు సంపాదించిన ధనాన్ని, భవనాలను, ఆస్తులను ప్రభుత్వం జప్తు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, యస్ ఐ సంతోష్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతాశ్రీ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎనిమిది గంటలకే మద్యం దుకాణాలు బంద్

**-సిండికేట్‌కు ఎక్సైజ్ శాఖ పోత్సాహమా?**

**టీ మీడియా, జూన్14, దమ్మపేట:**దమ్మపేట మండలం పరిధిలో మద్యం దుకాణాఎనిమిది సాయంత్రం గంటలకే మూసివేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు 10 గంటల నిర్ణీత సమయం వరకు తెరిచి ఉండాల్సి ఉండగా,ముందుగానే 8 గంటలకే దుకాణాలు బంద్ చేయడంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మద్యం దుకాణాలు ముందుగానే మూసివేయడం వెనుక సిండికేట్ వ్యవహారం ఉందా? బెల్ట్ షాపులను ప్రోత్సహించడానికి ఇలా చేస్తున్నారా?ధరలు పెంచి విక్రయించేందుకు దుకాణాలను ముందే బంద్ చేస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ అధికారులకు చరవాణిలో సమాచారం ఇవ్వగా, "మాకు ఏమీ తెలియదు బంద్ చేసిన కారణాలు తెలియవు"అని సమాధానం చెప్పినట్లు స్థానికులు తెలిపారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా మద్యం దుకాణాలు ముందుగానే మూసివేయడంపై ఎక్సైజ్ శాఖ వెంటనే స్పందించి విచారణ జరపాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# వర్షాల వేళ కాటేస్తున్న కరెంట్ తీగలు

- **రోడ్లపై వెళ్లేటప్పుడు ఈ జాగ్రత్తలు పాటిస్తే సేఫ్?!**

**టి మీడియా, జూన్ 14, హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రంలో ఇటీవల ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలుచోట్ల చెట్లు విరగటంతో పాటు వాటిని ఆనుకుని ఉన్న కరెంట్? తీగలు తెగిపోతున్నాయి. అదే సమయంలో ఆ తీగలకు కరెంట్ ప్రసరించడం వల్ల పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ షాక్?లపై అధికారులు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలో విద్యుత్ సంస్థలు సైతం అప్రమత్తమయ్యాయి. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలకు ఉపక్రమించాయి.



**అధికంగా గ్రేటర్? హైదరాబాద్‌లోనే**

హైదరాబాద్‌లో భారీ వర్షాల సమయంలో కరెంట్ ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గడిచిన రెండు రోజుల్లో కరెంట్? తీగల వల్ల పాతబస్తీలో ఇద్దరు, అల్వాల్?లో మరో ఇద్దరు మొత్తం నలుగురు మృత్యువాత పడ్డారు. అంతకుముందు రోజు పాతబస్తీలోని బండ్లగూడ వద్ద స్ట్రీట్ లైట్ కరెంట్ తీగలు తెగిపడిపోయాయి. అప్పుడే ఆటోలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు తెగిపడిన తీగలు గుర్తించకపోవడంతో విద్యుత్ షాక్?తో మృతి చెందారు. ప్రాణాలు కోల్పోయిన వారు జాఫర్, అబూలుగా గుర్తించారు. ఈ విధంగా తెగిన విద్యుత్ తీగలను సకాలంలో తొలగించట్లేదని నగరవాసులు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ సరఫరాను నిలిపివేయకుండా విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.

**తండ్రీకుమార్తెల మృతి**

మేడ్చల్?-మల్కాజిగిరి జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి సుమారు 2:45 గంటల సమయంలో భారీ గాలివాన కారణంగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. ఈ క్రమంలో లాల్‌బజార్ సెక్షన్ పరిధిలోని టెలికాం కాలనీ, రోడ్ నెం. 7, హౌస్ నెం. 1-30-24/7 సమీపంలో ఒక భారీ వృక్షం నేలకూలి అక్కడ పార్క్ చేసి ఉన్న కారుపై పడింది. చెట్టు కూలిన సమయంలో వీధి దీపాల విద్యుత్ కేబుల్ కూడా తెగి చెట్టు కొమ్మలతో పాటు కారుపై పడింది. కారు యజమాని సందీప్ భార్య ఆ వైరును పక్కకు తొలగించేందుకు ప్రయత్నించగా ఆమెకు విద్యుత్ షాక్ తగిలింది. ఆమెను రక్షించేందుకు ప్రయత్నించిన సందీప్, ఆయన కుమార్తె రితికకు కూడా విద్యుత్ షాక్ తగిలింది. ఈ విషాద సంఘటనలో సందీప్, రితిక దురదృష్టవశాత్తు మృతి చెందగా, సందీప్ భార్య ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

**అధికారుల హెచ్చరికలు**

తెగిపడిన విద్యుత్ తీగలు, స్తంభాలను వర్షం సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ముట్టుకోవద్దని, వాటికి దూరంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. వర్షాల సమయంలో చెట్ల కింద నిలబడటం, వాటి కొమ్మలను స్వయంగా తొలగించే ప్రయత్నాలు చేయొద్దన్నారు. సమీప టీజీఎస్పీడీసీఎల్ అధికారులకు తెలియజేయాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, తీగలు తెగిపడటం, ఇతర అత్యవసర సమస్యలు ఉంటే వెంటనే 1912కు కాల్ చేసి అధికారులకు ఫిర్యాదు చేయాలని స్పష్టం చేస్తున్నారు.

# తెలంగాణలో ఓటర్ల మ్యాపింగ్ కంప్లీట్?!

పొందుపరుస్తారు.మొత్తం 2.36 కోట్ల ఓటర్ల మ్యాపింగ్‌లో 89 లక్షల మంది ఓటర్లలో లోపాలను అధికారులు గుర్తించారు. 2002, 2025 జాబితాల్లో పేర్లు ఉన్న కొద్దిమంది ఓటర్లకు వారి కుటుంబ సభ్యుల వయసుకు మధ్య భారీ తేడాను గమనించారు. ఓటర్ల పేర్లలోనూ స్వల్ప తప్పులున్నాయి. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఎన్యుమరేషన్ పత్రాలను నింపితే వీరికి నోటీసులు అందిస్తారు. గుర్తింపు పత్రాలు చూపిస్తే వీరి పేర్లను సరి చేసి, తుది ఓటర్ల జాబితాలో ఉంచుతారు.ఆందోళనలో పలువురు ఓటర్లు : మ్యాపింగ్ కోసం తమ ఇళ్లకు ఎవరూ రాలేదని చాలా మంది అర్హులైన ఓటర్లు ఆందోళనలో ఉన్నారు. ప్రధానంగా హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో మ్యాపింగ్ ప్రక్రియ తక్కువగా జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. తమ ఇళ్లకు అసలు బీఎల్‌వోలే రాలేదని పలువురు ఫిర్యాదు చేశారు. చాలా మంది బీఎల్‌వోలు ఇతర శాఖల నుంచి, వేరే ప్రాంతాల నుంచి మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నారు. ఆయా ప్రాంతాలపై వారికి అవగాహన లేకపోవడంతో చాలా ఇళ్లలోకి వెళ్లి మ్యాపింగ్ చేయలేకపోయారు.కొన్నిచోట్ల అడ్రస్? మారడంతో పూర్తి వివరాలను బీఎల్‌వోలు సేకరించకుండానే అన్‌మ్యాపింగ్ చేశారు. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉంటాయో ఉండవోనని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల అధికారులు మాత్రం మ్యాపింగ్ అనేది ఎస్ఐఆర్ ప్రక్రియ కాదని చెబుతున్నారు. ఈ నెల 25 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ప్రతి ఇంటికీ బీఎల్‌వోలు వచ్చి ఎన్యుమరేషన్‌కు సంబంధించిన పేపర్లు ఇస్తారని, వాటిని నింపి ఓటర్లు వివరాలను సమర్పించాలని చెబుతున్నారు. తర్వాత ఎన్నికల నమోదు అధికారికి ఆ ఎన్యుమరేషన్ పత్రంపై ఏమైనా సందేహాలు ఉంటే నోటీసులు జారీ చేస్తారు. అప్పుడు కావాల్సిన ధ్రువపత్రాలను సమర్పిస్తే ఓటర్ల తుది జాబితాలో పేర్లు ఉంటాయని ఎన్నికల అధికారులు స్పష్టంగా చెబుతున్నారు.మ్యాపింగ్ వివరాలు తెలుసుకోవాలంటే : అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎంత మంది ఓటర్లకు మ్యాపింగ్ జరిగింది? ఎంత మందికి జరగలేదనే వివరాల జాబితాను రాజకీయ పార్టీలకు అందించడానికి ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తుంది. ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో) వద్ద రాజకీయ పార్టీలు ఆ నియోజక వర్గాలకు సంబంధించిన జాబితాను తీసుకుని చూడవచ్చు. సాధారణ ఓటర్లు తమ పేర్ల మ్యాపింగ్ జరిగిందో లేదో తెలుసుకోవాలంటే స్థానిక బీఎల్‌వోను సంప్రదిస్తే, వారి వద్ద ఉన్న యాప్‌లో చూసి మీ పూర్తి సమాచారం ఇస్తారు. ఒకవేళ మ్యాపింగ్ జరగకపోతే ఎందుకు జరగలేదనే వివరాలను కూడా చెబుతారు. పోలింగ్ బూత్‌ల వారీగా మ్యాపింగ్, అన్‌మ్యాపింగ్ జాబితాను ప్రదర్శించాలని రాజకీయ పార్టీలన్నీ ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. ఇలా చేస్తే నిజమైన ఓటర్లు తమ పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటారని పేర్కొంటున్నారు.

# అయోధ్య విరాళాల వివాదంపై సిట్ ఏర్పాటు

- **రామమందిర ఉద్యోగి ఇంట్లో రూ.10 లక్షలు స్వాధీనం!**

**టి మీడియా, జూన్ 14, అయోధ్య :** అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణల మీద దర్యాప్తు చేయడానికి రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సిఫార్సు మేరకు ఉత్తర్‌ప్రదేశ్‌లో యోగి సర్కార్ ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా శనివారం రాత్రి పోలీసులు ఒక రామమందిర ఉద్యోగి నివాసంలో సోదాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన కానుకలు (విరాళాలు) నిర్వహించే బాధ్యత కలిగిన ఆ ఉద్యోగిని పోలీసులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది.



**ఆవు పేడ కుప్పలో డబ్బు**

పోలీసులు ఆ ఉద్యోగి ఇంటి నుంచి రూ. 10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అందులో కొంత నగదు బీరువాలో లభించగా, మిగిలినది ఆవు పేడ కుప్పలో దొరికింది. సదరు ఉద్యోగి ఇటీవల లక్షల రూపాయల విలువైన భూమిని కొనుగోలు చేసిన విషయం కూడా పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఆలయానికి వచ్చే విరాళాలను నిర్వహించే బాధ్యత కలిగిన ఈ ఉద్యోగి ప్రస్తుతం పోలీసులు అదుపులో ఉన్నారు. అతడి నుంచి మరింత సమాచారాన్ని రాబట్టేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ గానీ, పోలీసులు నుంచి గానీ ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# విడాకులు ఇప్పించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి

- **నాలుగేళ్లుగా మహిళపై లైంగిక దాడి**
- **నిందిత ఎస్ఐ పై కేసు నమోదు**



**టి మీడియా, జూన్ 14, వరంగల్:** వరంగల్ పోలీసు కమిషనరేట్ సిసిఎస్ విభాగంలో పని చేస్తున్న ఎస్ఐ గోదారి రాజ్‌కుమార్ ఓ వివాహితపై ఖాకీ మాటున నాలుగేళ్లుగా నరకం చూపిస్తూ లైంగిక దాడికి పాల్పడుతుండగా, ఆ ఎస్ఐ అరాచకాన్ని భరించలేక బాధితురాలు పోలీసు ఉన్నత అధికారులకు పిర్యాదు చేసింది. ఈ మేరకు హనుమకొండ పోలీసు స్టేషన్‌లో నిందితుడు ఎస్ఐ రాజ్ కుమార్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. బాధితురాలు ఫిర్యాదు, హనుమకొండ పోలీసుల కథనం ప్రకారం.. హనుమకొండకు చెందిన యువతికి 2018లో బీ ఫార్మసీ చదువుతున్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన యువకుడితో పరిచయం ఏర్పడి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఒక పాప, కొద్దిరోజుల తర్వాత ఇద్దరి మధ్య కుటుంబ కలహాలు రావడంతో 2022 మార్చిలో బాధిత వివాహిత భర్తపై హనుమకొండ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. అపుడు ఆ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గోదారి ఎస్ఐ రాజ్ కుమార్ న్యాయం చేస్తానని నమ్మించి, అతడికి తెలిసిన న్యాయవాదితో భర్తకు విడాకులు ఇప్పించాడు. తర్వాత పెళ్లి చేసుకుంటాను అని ఆ వివాహితను నమ్మించి, లొంగదీసుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె రెండు సార్లు గర్భం దార్చలడంతో అబార్షన్ చేయించాడు.బాధిత వివాహిత పెళ్లి విషయంపై ఎస్ఐ రాజ్ కుమార్‌ను గట్టిగా అడగడంతో న్యూడ్ ఫొటోస్ తో బ్లాక్ మెయిల్ చేస్తూ, బెదిరింపులకు పాల్పడడం, ఆమె పనిచేసే చోటకి ఫోన్ నంబర్ లొకేషన్ తెలుసుకుని అక్కడి నుండి, బలవంతంగా హోటల్స్ కి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె ఫోన్ నంబర్స్ ట్రాక్ చేసి అనుమానించి వేధింపులకు పాల్పడ్డాడు. ఈ నెల మొదటి వారంలో ఎస్ఐ రాజ్ కుమార్, బాధిత వివాహితను హనుమకొండలోని ఓ హోటల్‌కు తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడి, కొట్టడంతో భాదితురాలు నన్ను వదిలిపెట్టమని, నాకో పాప ఉంది, నా బతుకు నేను బతుకుతా వదిలిపెట్టు అని కాళ్ల మీద పడి వేడుకున్నా, నిన్ను ఎవడు పెళ్లి చేసుకోకుండా చేస్తా, జీవితాంతం నాతోనే లైంగికంగా ఉండాలి, లేదంటే న్యూడ్ పిక్స్ బయట పెడతా అని బ్లాక్ మెయిల్ చేశాడు. బాధిత మహిళ ఎస్ఐ అరాచకాన్ని భరించలేక రెండు రోజుల క్రితం హైదరాబాదులోని ఐజీ కి ఫిర్యాదు చేసింది.ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఉన్నత అధికారి ఆదేశాల మేరకు భరోసా సెంటర్‌లో శనివారం మహిళా పోలీసు అధికారి బాధితురాలి స్టేట్‌మెంట్ తీసుకుని హనుమకొండ పీఎస్‌కు రిఫర్ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు హనుమకొండ పీఎస్ లో ఎస్ఐ రాజ్ కుమార్ పై లైంగిక దాడి, బెదిరింపు, చీటింగ్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు హనుమకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివ కుమార్ తెలిపారు. కాగా నిందితుడు ఎస్ఐ రాజ్ కుమార్ వరంగల్ పోలీసు కమిషనరేట్ సీసీఎస్ విభాగంలో పని చేస్తున్నాడు. ఇంతకు ముందు ఎల్కతుర్తి పీఎస్ లో పని చేసినప్పుడు అవినీతి కారణంగా సస్పెండ్ సైతం అయ్యాడు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీస్ అధికారి, న్యాయం కోసం వచ్చిన బాధితురాలిను నమ్మించి నాలుగేళ్లుగా కామవంచతో నరకం చూపడం వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో కలకలం సృష్టించింది.

# నకిలీ వధూవరుల ఫొటోలతో భారీ స్కామ్

- **21 లక్షల రూపాయల మేర మోసం**

**టి మీడియా, జూన్ 14, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్‌లో షాదీ ముబారక్ పథకంలో భారీ మోసం వెలుగుచూసింది. నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వాన్ని సుమారు 21 లక్షల రూపాయల మేర మోసం చేసిన ముఠాను అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఐదుగురు ప్రైవేట్ వ్యక్తులతో పాటు బండ్లగూడ తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశోక్ కిరణ్‌ను కూడా నిందితుడిగా చేర్చారు. షాదీ ముబారక్ స్కామ్‌లో మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. మహమ్మద్ ఎతిమాద్ అనే వ్యక్తి.. తన సహచరులతో కలిసి ఫొటోషాప్, పెయింట్ సాఫ్ట్‌వేర్‌ల సహాయంతో వధువుల ఫొటోలు, ఆధార్ వివరాలు, వివాహ ధ్రువపత్రాలు తదితర పత్రాలను నకిలీగా తయారు చేశాడు. అనంతరం ఆ దరఖాస్తులను షాదీ ముబారక్ పథకం కింద సమర్పించి ప్రభుత్వ నిధులను అక్రమంగా పొందేందుకు ప్రయత్నించారు. దర్యాప్తులో స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశోక్ కిరణ్ సహకారంతో ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండానే దరఖాస్తులు తదుపరి ప్రక్రియకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. మరో ముగ్గురు నిందితులు నకిలీ లబ్ధిదారులను గుర్తించడం, బ్యాంకు ఖాతాలు, విద్యుత్ బిల్లులు, వివాహ ఫొటోలు తదితర పత్రాలను సమకూర్చడంలో కీలక పాత్ర పోషించినట్లు వెల్లడైంది.నిందితుల నివాసంలో నిర్వహించిన సోదాల్లో ల్యాప్‌టాప్, కంప్యూటర్, ఆరు మొబైల్ ఫోన్లు, నకిలీ దరఖాస్తులు, ఐడీ ప్రూఫ్‌లు, అలాగే సుమారు రూ. 21 లక్షల విలువైన 21 చెక్కులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా లేదా ప్రాసెసింగ్ పేరుతో నగదు వసూలు చేసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలకు సూచించారు.



# సీఎం ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు

**- నీరు నిలిచే ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్**

**టి మీడియా, జూన్ 14, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో సీఎం రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన ఉన్నతాధికారులు, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మల్కం చెరువు, బొటానికల్ గార్డెన్ పరిసర ప్రాంతాలను డీజీపీ సీవీ ఆనంద్ పరిశీలించారు.





# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా ,జూన్ 14 ,కూసుమంచి :**ఇటీవల మృతి చెందిన కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు ఉబ్బపల్లి అశోకు తండ్రి నాగయ్య కుటుంబాన్ని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం పరామర్శించారు. నాగయ్య చిత్రపటానికి పూలమాలవేసి సండ్ర నివాళులు అర్పించారు. మృతుడు నాగయ్య అన్న ( పిన్ని కుమారుడు ) కావడంతో తనతో ఉన్న అనుబంధాన్ని స్మరించుకొని సండ్ర కంటతడి పెట్టారు. నాగయ్య మృతిపట్ల సంతాపం ప్రకటించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అన్ని విధాల అండగా ఉంటానని సండ్ర కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సండ్ర వెంకట వీరయ్య వెంట తుడుం శ్రీను కుమార్ పడిశాల వెంకన్న నరేష్ పాల్గొని నాగయ్య మృతి పట్ల నివాళ్లు అర్పించి,సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# యువకుడిపై హత్యాయత్నం

- **ఒకరిపై కేసు నమోదు**

**టీ మీడియా,జూన్14 ,ముదిగొండ :** పాత కక్షల నేపథ్యంలో ఒక యువకుడిపై కత్తితో ప్రాణాంతక దాడి జరిగిన సంఘటన మండల పరిధిలోని అమ్మపేట గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అమ్మపేట గ్రామానికి చెందిన ఏపురి శేషమ్మ (53) కుమారుడు ఎపురీ ఉపేందర్ (31)పై అదే గ్రామానికి చెందిన మేకపోతుల యేలగొండ స్వామి (33) శనివారం (జూన్ 13) రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో కత్తితో దాడికి తెగబడ్డాడు.బాధితుడి ఇంటి వద్దే జరిగిన ఈ దాడిలో ఉపేందర్ వీపు, గొంతు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఏడాది క్రితం వీరిద్దరి మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీల (డబ్బుల) గొడవలే ఈ దాడికి కారణమని తెలుస్తోంది.కుమారుడిపై జరిగిన ఈ ప్రాణాంతక దాడిపై తల్లి శేషమ్మ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి పిటిషన్ ఆధారంగా, ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు నిందితుడు యేలగొండ స్వామిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పిర్యాదు ప్రకారం ఇన్స్పెక్టర్ గారి ఆదేశాల మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

# తెలంగాణ కొత్త సీఎస్ ఎవరు?

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇద్దరు సీఎస్?లు : రాష్ట్ర ప్రభుత్వ పాలనలో అత్యంత కీలకమైన ప్రధాన కార్యదర్శి కుర్చీలో ఎవరు ఉండబోతున్నారన్న అంశంపై మరోసారి జోరుగా చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇద్దరు సీఎస్‌లు పని చేశారు. ప్రభుత్వం ఏర్పడే నాటికే సీఎస్‌గా ఉన్న శాంతికుమారి అలాగే కొనసాగి 2025 ఏప్రిల్ 30న పదవీ విరమణ చేశారు. అప్పుడు సీఎస్ ఎవరనే అంశంపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ చివరకు 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఆర్థిక శాఖలో అత్యంత కీలకంగా వ్యవహరించడంతో పాటు వివాదరహితుడు, సమర్థుడిగా పేరున్నందున రామకృష్ణారావు వైపు ప్రభుత్వం మొగ్గుచూపింది.

ఈ నెల 30న ముగియనున్న కాలపరిమితి : ప్రభుత్వం ఆశించిన విధంగానే పనితీరు కనబరచడంతో గతేడాది ఆగస్టు 31న రామకృష్ణారావు పదవీ కాలం ముగిసినప్పటికీ ఆయనను కొనసాగించాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వినతి మేరకు రామకృష్ణారావు పదవీ కాలాన్ని ఏడు నెలలు కేంద్రం పొడిగించింది. మార్చి 31న ఆ సమయం కూడా ముగియగా మరింత కాలం పొడిగించాలని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం కోరింది. కేంద్ర ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించటంతో ఆ గడువు ఈ నెల 30న ముగియనుంది. ఇప్పుడు రామకృష్ణారావు పదవీ కాలాన్ని మళ్లీ పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతుందా? లేక కొత్త అధికారి వైపు మొగ్గుచూపుతుందా? అనే ఉత్కంఠ ఉద్యోగ వర్గాల్లో నెలకొంది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అడిగినా ఇప్పటికే రెండుసార్లు పది నెలలు పొడిగించిన కేంద్రం అంగీకరిస్తుందా లేదా అని బ్యూరోకాట్లలో చర్చ జరుగుతోంది.

# ఎల్‌నినో ప్రారంభమైంది

- **నైరుతిలో బలం పుంజుకోవచ్చు**
- **భారత వాతావరణ శాఖ హెచ్చరిక**

**టి మీడియా, జూన్ 14, న్యూఢిల్లీ:** భూమధ్య రేఖ పసిఫిక్ మహా సముద్రంపై ఎల్‌నినో పరిస్థితులు ప్రారంభమైనట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం కొనసాగుతున్న నైరుతి రుతు పవనాల సీజన్‌లో ఈ వాతావరణ దృగ్విషయం మరింత బలపడే అవకాశం ఉన్నదని హెచ్చరించింది. ఇండియన్ ఓషన్ డైపోల్(ఐఓడీ) తన బులెటిన్‌లో మధ్య, తూర్పు పసిఫిక్‌లో సముద్ర ఉష్ణోగ్రతలు వేడెక్కడం ఎల్ నినో పరిస్థితులకు అవసరమైన పరిమితిని దాటినట్లు వెల్లడించింది. కాగా మాన్‌సూన్ మిషన్ కపుల్డ్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్(ఎంఎంసీఎఫ్ఎస్) ద్వారా రూపొందిన అంచనాలు సీజన్ ముందుకు సాగుతున్న కొద్దీ ఎల్‌నినో తీవ్రమయ్యే అవకాశం ఉందని సూచిస్తున్నాయి.భూమధ్య రేఖ పసిఫిక్‌లోని అధిక భాగంలో సముద్ర ఉపరితలం కింద కూడా బలమైన సానుకూల ఉష్ణోగ్రత క్రమరాహిత్యాలు ఉన్నాయని ఐఎండీ గమనించింది. రాబోయే నెలల్లో వెచ్చని నీరు నిరంతరం పైకి రావడం.. ఈ పరిణామాన్ని మరింత బలోపేతం చేయడానికి సంకేతమని తెలిపింది. అయితే భారత దేశ రుతు పవనాలను ప్రభావితం చేసే ఏకైక అంశం ఎల్ నినో మాత్రమే కాదని ఐఎండీ స్పష్టం చేసింది. హిందూ మహా సముద్రంపై ప్రస్తుతం తటస్థ ఇండియన్ ఓషన్ డైపోల్(ఐఓడీ) పరిస్థితులు ఉన్నాయని ఇవి రుతు పవనాల సీజన్ పొడవునా కొనసాగే అవకాశం ఉన్నదని, తటస్థ ఐఓడీ అనేది ఈ సంవత్సరంలో ఎల్ నినో ప్రభావాలను గణనీయంగా పెంచే లేదా తగ్గించే అవకాశం లేదని తెలిపింది